నేడు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌పై ఆన్‌లైన్‌లో శిక్షణ: డీఈవో

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 28: అటల్ ఇన్నోవేషన్ మిషన్, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌పై హెచ్ఎంలు, టీచర్లతో పాటు 6 నుంచి ఇంటర్ విద్యార్థులకు మంగళవారం ఆన్‌లైన్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డీఈవో రాధాకిషన్, డీఎస్‌వో రాజిరెడ్డి సోమవారం తెలిపారు. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ ఆవిష్కరణలకు చక్కని వేదికని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకునేలా హెచ్ఎంలు కృషి చేయాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు కంఠారెడ్డి ఆర్థిక సాయం



నిజాంపేట, అక్టోబర్ 28: మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బోయిని రమేశ్, మిరుదొడ్డి రాములు, ఉడుత సత్తయ్య వివిధ కారణాలతో మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గోపరి నర్సింహులు ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

రుక్మమ్మ(ఫైల్)

వెల్దుర్తి, అక్టోబర్ 28: ఇంట్లో వంట చేస్తుండగా ఎలక్ట్రిక్ కుక్కర్ షాక్ కొట్టడంతో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని మన్నె వారి జలాల్‌పూర్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాశ రుక్మమ్మ (53) ఆదివారం రాత్రి ఇంట్లో ఎలక్ట్రిక్ కుక్కర్‌లో వంట చేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టింది. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. చికిత్స కోసం తరలిస్తుండగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు సోమవారం ఉదయం ఘటనాస్థలానికి వెళ్లి పంచనామా చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

సబ్ జైలును తనిఖీ

మెదక్ అర్బన్, అక్టోబర్ 28: మెదక్ సబ్ జైలును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ సోమవారం తనిఖీ చేశారు. జైలులో ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వెల్దుర్తి, అక్టోబర్ 28: వెల్దుర్తికి చెందిన అశిష్‌గౌడ్‌కు రూ.60 వేలు, సదాల ప్రవీణ్‌కు రూ.29 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

రామాయంపేట, అక్టోబర్ 28: పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని పశువైద్య సహాయకుడు భూమేశ్ తెలిపారు. సోమవారం రామాయంపేట పశువైద్య దవాఖానలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. మండల వ్యాప్తంగా 470 పశువులకు టీకాలను వేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333979.
NT-98842

CHANGE OF NAME

★I, KANTIGARI RAJASHEKAR REDDY, S/o. Kantigari Surender Reddy, R/o. H.No. 1-2/1, Jukal, Shankarampet (A) Mandal, Medak Dist., T.S. My Name mentioned in My Aadhar Card KANTIGARI RAJASHEKAR REDDY & mentioned in My SSC Memo K.RAJASEKAR REDDY, S/o. Surender Reddy, have Changed My correct Name is KANTIGARI RAJASHEKAR REDDY.
NT-Narsa

★I, GAJAWADA MAHESH KUMAR, S/o. Kistaiah, R/o. H.No. 1-34, Musapet, Shankarampet (A) Mandal, Medak Dist., T.S. My Name mentioned in My Aadhar Card GAJAWADA MAHESH KUMAR & mentioned in My SSC Memo G.MAHESH KUMAR, S/o. G.Krishna Murty, have Changed My correct Name is GAJAWADA MAHESH KUMAR.
NT-Narsa

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సన్నాలతో పాటు దొడ్డు రకం వడ్లకూ బోనస్ ఇవ్వాలి

నర్సాపూర్‌లో ధాన్యాన్ని తూకం వేస్తున్న ఎమ్మెల్యే

సమావేశం ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

సికింద్లాపూర్‌లో కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే

- మున్సిపాలిటీకి రావాల్సిన నిధుల కోసం కృషి చేస్తా
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

నర్సాపూర్,అక్టోబర్28: సన్నరకం వడ్లతో పాటు దొడ్డు రకం వడ్లకూ ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని కాగజ్‌మద్దూర్, నత్నాయిపల్లి, పెద్దచింతకుంట, చిప్పల్‌తుర్తి, జక్కపల్లి, ఇబ్రహీంబాద్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందుతుందనే ఆలోచనతోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. దళారుల నుంచి రైతులను కాపాడడానికి ఇవి దోహదపడతాయన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

తాను రాకముందే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించడంపై ఎమ్మెల్యే కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతనలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రాకుండానే సమావేశం కొనసాగుతుండంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి రావద్దని చెబితే రానుకదా అని చురకలంటించారు. నియోజకవర్గ ఎమ్మెల్యేకు గౌరవం ఇవ్వకుండా ఇలా చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక మీద ఇలాంటి తప్పిదం లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

నిధులు వచ్చేలా కృషి చేస్తా..

మున్సిపాలిటీకి నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో వివిధ అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, ఇతర అంశాలపై చర్చించి, తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల వారీగా అధికారులతో పింఛన్లు పంపిణీ చేయిస్తానన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రెండు కొత్త ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శివకుమార్, నాయకులు షేక్ హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావు, మేనేజర్ మధుసూధన్, ఏఈ కిష్టయ్య పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

శివ్వంపేట, అక్టోబర్ 28: గోమారంలో రామేశ్వరం చండి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, గన్నీ బ్యాగులు, సుతిలీలు, లారీల కొరత లేకుండా చూడాలన్నారు. లారీల కొరత ఉంటే గ్రామాల్లోని ట్రాక్టర్ల ద్వారా వడ్లను రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం తడిసినా, రంగుమారినా ప్రభుత్వం కొనుగోలు చేయలన్నారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు అథితులను రామేశ్వరం చండి రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. సికింద్లాపూర్ గ్రామ లోతన్ చెరువుకట్టపై గ్రామస్తుల సహకారంతో నిర్మించిన ఆలయంలో కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తుల సహకారంతో తాజామాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్‌రెడ్డి పూజాల్లో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, పార్టీ మండల అధ్యక్షుడు రమణాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ సర్పంచులు ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, చంద్రాగౌడ్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, రంగీల ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నర్సిములు, ప్రభాకర్‌రెడ్డి, సెగూరి కుమార్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, వడ్ల భిక్షపతి చారి, మామిడి నర్సారెడ్డి, చెన్నాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, కుంట లక్ష్మణ్, గొల్ల శ్రీశైలం యాదవ్, బొల్ల భిక్షపతి, విష్ణువర్ధన్ రెడ్డి, సుదీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాకేశ్‌రెడ్డి, వాకిటి వీరారెడ్డి, ఏఈవో వెన్నెల పాల్గొన్నారు.

కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలి

కౌడిపల్లి, అక్టోబర్ 28: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మండలంలోని తునికి, వెంకటాపూర్ ఆర్, రాయిలాపూర్, కొత్తచెరువుతండా, మర్రిచెట్టుతండా, మహమ్మద్‌నగర్, కౌడిపల్లి, వెల్మకన్నె, దేవులపల్లి, ధర్మసాగర్, పాంపల్లి, బురుగుగడ్డ, కంచన్‌పల్లి, శేరితండాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాస్పువాడ గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిన్న చిన్నంరెడ్డి, మాజీ ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్‌గుప్తా, డిప్యూటీ తహసీల్దార్ జహీర్, నాయకులు దుర్గారెడ్డి, ఎల్లం, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, నవీన్‌కుమార్, మల్లేశ్‌యాదవ్, కొండల్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు

పాపన్నపేట: ఎల్లాపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

నిజాంపేట: రాంపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి

మెదక్‌రూరల్: తిమ్మకపల్లిలో కోనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి

- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

పాపన్నపేట అక్టోబర్28: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లాపూర్, పోచ్చన్‌పల్లి తండా, గాంధారిపల్లి, కొడుపాక, శేరిపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 473 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారన్నారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేశ్‌గుప్తా, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

మెదక్ మండలంలో..

మెదక్‌రూరల్, అక్టోబర్ 28: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాలనగర్, తిమ్మకపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాగరాజ్, కృష్ణ, శివరాథోడ్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, అక్టోబర్ 28: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట పీఏసీఎస్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. రాంపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రహాస్, రైతులు దుబ్బరాజగౌడ్, అంజాగౌడ్, లక్ష్మణ్, రాజు, వెంకట స్వామిగౌడ్ ఉన్నారు.

టేక్మాల్‌లో..

టేక్మాల్, అక్టోబర్ 28: మండలంలోని కోరంపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఏపీఎం రామకృష్ణ తెలిపారు.

టేక్మాల్ మండలం కోరంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహిళా సంఘం సభ్యులు

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, అక్టోబర్ 28: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని ఎమ్మెల్యే రోహిత్ తెలిపారు. మండలంలోని కామారంలో గ్రామదేవత ముత్యాలమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, సుధాకర్, యాదగిరి యాదవ్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పశుగణనకు సహకరించాలి

- సామాజిక, ఆర్థిక పరిస్థితుల సర్వేల్లో పారపాట్లు లేకుండా నమోదు చేయాలి
- కలెక్టర్ రాహుల్‌రాజ్

ట్రైనీ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

డి.ధర్మారంలో అధికారులను సన్మానిస్తున్న గ్రామస్తులు

మెదక్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): సామాజిక, ఆర్థిక సర్వేల ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సోమవారం ఐడీహెచ్ కార్యాలయంలో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 150 మందికి ఒక బ్లాక్ చొప్పున ఏర్పాటు చేశామని, ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాలని తెలిపారు.

సమగ్ర సమాచారం అందించాలి

పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచారాన్ని అందించి పశు సంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని కలెక్టర్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్‌ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్స్‌కు సహకరించి, సమగ్ర సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికి చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 21 డాక్టర్లు ఉండగా, 81 మంది సూపర్ వైజర్లతోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకందారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పక్షులు తదితర 16 జాతులు వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారని చెప్పారు.

ఉద్యోగ జీవితంలో రాణించి మన్ననలు పొందాలి

ఆలిండియా సర్వీసెస్ అధికారులు ఉద్యోగ జీవితంలో రాణించి ప్రజల మన్ననలు పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 26 మంది ఆలిండియా సర్వీసెస్ అధికారుల బృందంతో ముగింపు సమావేశంలో సమీక్షించారు. క్షేత్రస్థాయిలో నేర్చుకున్న అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఆలిండియా సర్వీసెస్ అధికారులకు సూచనలు చేస్తూ ఉద్యోగ జీవితంలో చదువు ఒక భాగం, క్షేత్రస్థాయి అనుభవాలు ఉత్తమ పాలనను అందిస్తాయని, క్షేత్రస్థాయిలో మీరు నేర్చుకున్న ప్రతి అంశాన్ని సరికొత్త అనుభూతినిస్తాయని చెప్పారు. జిల్లాలోని మనోరాబాద్ మండలంలో కూచారం, తూప్రాన్ మండలంలో మల్కాపూర్, నర్సాపూర్‌లోని అవెంచ, రామాయంపేట పరిధిలో డీ ధర్మారం గ్రామాల్లో పర్యటించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం గురించి చెప్పారు. విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, ఉద్యానవనం, పథకాల తీరు, ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు అవగాహన పెంపొందించుకోవడం సంతోషమన్నారు. మెదక్ జిల్లా క్షేత్రస్థాయి పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో యాదయ్య, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, మండల పశువైద్యాధికారి లక్ష్మణ్, శంకర్ సంబంధిత ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ట్రైనీ అధికారులకు ఘన సన్మానం

రామాయంపేట, అక్టోబర్ 28: డీ.ధర్మారం గ్రామానికి విచ్చేసిన ట్రైనీ అధికారులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఆరుగురు అధికారులను కార్యదర్శి మహేందర్ సన్మానించారు. అనంతరం ట్రైనీ అధికారులు గ్రామ కార్యదర్శి మహేందర్‌ను సన్మానించి అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

రామాయంపేట, అక్టోబర్ 28: సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల్లో డబుల్‌బెడ్‌రూమ్, భూ సమస్యలు, గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

ముడా నోటిఫికేషన్ విడుదల

మెదక్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): మెతుకు సీమ రూపురేఖలు మారబోతున్నాయి. శివారు ప్రాంతాలు, పల్లెలన్నీ పట్టణ సొబగులు అద్దుకోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మెదక్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలతో పాటు 289 గ్రామాలతో ముడాను ఏర్పాటు చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

రెండు మున్సిపాలిటీలు.. 289 రెవెన్యూ గ్రామాలు

ముడాకు సంబంధించిన నియమ నిబంధనలు విడుదల చేశారు. జిల్లాలోని మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు కాగా, - పరిధిలోకి రెండు మున్సిపాలిటీలు, 289 గ్రామాలు

మెదక్, పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లాదుర్గం, టేక్మాల్, పాపన్నపేట, హవేళీఘనపూర్, రామాయంపేట, నిజాంపేట్, చేగుంట, నార్సింగి, చిన్నశంకరంపేట, కొల్చారం, చిలిపిచేడ్, కౌడిపల్లి, వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లోని 289 గ్రామాలు ముడా పరిధిలోకి వస్తాయి. కమిటీ చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సభ్యులుగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ అథారిటీ, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి ఉంటారు. ముడా పరిధి విస్తరించడంతో మున్సిపాలిటీలతో పాటు కచ్చితంగా డెవలప్‌మెంట్ విషయంలో ఆయా గ్రామాల్లో పర్మిషన్ల రూపురేఖలు మారాలంటే ముడా అనుమతి తప్పనిసరి.

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గౌసును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట, అక్టోబర్ 28: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాంపూర్‌కు చెందిన మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు గౌసును, చల్మెడ గ్రామ తిరుమల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల మహేశ్‌ను సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. వారితో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, డైరెక్టర్లు అబ్దుల్ ఆజీజ్, స్వామిగౌడ్, రాంపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, రామాయంపేట ఏఎంసీ డైరెక్టర్ రవీందర్, నాయకులు భాస్కర్‌రావు, దుబ్బరాజ గౌడ్, పర్శాగౌడ్, మోహన్‌రెడ్డి, రంజిత్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్ ఉన్నారు.

వరి పడుగుకు నిప్ప.. మహిళా రైతు ఆవేదన



కాలిపోయిన వరి కుప్ప

చిన్నశంకరంపేట, అక్టోబర్ 28: గుర్తు తెలియని వ్యక్తులు వరి పడుగుకు నిప్పు పెట్టిన ఘటన మండలంలోని గజగట్లపల్లిలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన తాడెపు శోభకు ఎకరంన్నర పొలం ఉంది. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నది. కొన్నేండ్ల క్రితం భర్త మృతి చెందాడు. దీంతో ఇద్దరు కూతుర్లను చదివించింది. ఆదివారం ఉదయం కూలీలను పెట్టి పంటను కోయించి, పడుగు (ఒక దగ్గర కుప్పగా) పెట్టించింది. పడుగుకు చుట్టూ గడ్డివేసి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. అటుగా వెళ్లిన రైతులు గమనించి మంటలు ఆర్పివేశారు. సుమారు రూ.50 వేల పంట నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయింది. గ్రామంలోని కొందరిపై అనుమానం ఉన్నదని చెప్పింది.

బంతి పుల సాగుతో అధిక దిగుబడి

బంతి సాగు చేస్తున్న సుదర్శన్ నాయక్

చిలిపిచెడ్, అక్టోబర్ 28: అంతర పంటగా బంతి పూల తోట సాగుచేస్తూ లాభాల పంట పండిస్తున్నాడు రైతు సుదర్శన్ నాయక్. మండలంలోని సోమక్కపేట నిల్యా తండాకు చెందిన సుదర్శన్ నాయక్ తనకున్న పొలంలో వరితో పాటు కూరగాయలు, ఆకు కూరలు, అంతర పంటగా ఇరువై గుంటల్లో బంతిపూల తోట సాగు చేశాడు. మెదటి విడత బంతుకమ్మ, దసరా పండుగకు జోగిపేట మార్కెట్‌లో పూలను విక్రయించినట్లు చెప్పారు. దీపావళి, కార్తిక మాసానికి కూడా బంతి పూలు సిద్ధంగా ఉన్నాయి. బంతితోట దున్నడం, నాటడానికి రూ.15 వేలు, 10వేల బంతి మొక్కలు కొనుగోలుకు రూ.5 వేలు ఖర్చు అయ్యింది. ఇప్పటివరకు జోగిపేట మార్కెట్‌లో మొదటి విడత విక్రయించగా రూ.35వేల నుంచి 40వేల వరకు వచ్చాయి. దీపావళికి పూలు తరలించనున్నాడు.

బ్యాడ్మింటన్ పోటీలకు 10 మంది ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 28: ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-17 బాల బాలిక